'పిఎంఎస్ఎస్' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు : మాజీ సైనికులు, మాజీ కోస్ట్ గార్డ్ సిబ్బంది వారి వితంతువుల పిల్లలకు ఉన్నత వృత్తి విద్య కోసం ఆర్థిక సహాయం అందించే ప్రధానమంత్రి స్కాలర్‌షిప్ పథకం (పిఎంఎస్ఎస్)ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల సూచించారు.గురువారం జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి. హరిక్రిష్ణ ఆధ్వర్యంలో జిల్లా సైనిక్ బోర్డు సభ్యులు కలెక్టర్ , జిల్లా సైనిక్ బోర్డు చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించే మాజీ సైనికుల పిల్లలకు ప్రధానమంత్రి స్కాలర్‌షిప్ పథకం ద్వారా బాలురకు నెలకు రూ. 2,500, బాలికలకు రూ.3,000 అందిస్తారన్నారు. ఇందులో నమోదు చేసుకునేందుకు వారికి అవగాహన కలిగించాలన్నారు. నవంబర్ 30 లోపు దరఖాస్తు చేసుకోవలసి ఉందన్నారు. మాజీ వింగ్ కమాండర్ వల్లూరు శ్యాం ప్రసాద్, మాజీ హవాల్దార్ కారేటి కాశాదర్, కార్యదర్శి జిల్లా సైనిక సంక్షేమ అధికారి హరిక్రిష్ణ , గడ్డం రత్నయ్య, రమేష్ ఉన్నారు.

బువ్వ ఎలా..సిఎం సారూ..!

"పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు....అత్యంత పేదరికం లేని రాష్ట్రంగా కేరళ " ప్రకటించిన వేళ ఏపి ప్రభుత్వం భిక్షాటనను నిషేధిస్తూ జిఒ. ఎంఎస్ 58ని విడుదల చేసింది.. అందుకు సంబంధించిన గెజిట్‌ను ఇచ్చింది..ఈ నిర్ణయంతో ఓ వైపు భిక్షాటన చేసే అత్యంత నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. మన రాష్ట్రం అంత అభివృద్ధి చెందిందా అనే ఆశ్చర్యం కొందరు వ్యక్తం చేస్తున్నారు.. ఇందుకు సంబంధించి ప్రభుత్వ విధి విధానాలు రూపొందించినట్లు కనిపించడం లేదు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో పేదరికం నిర్మూలించారా..? పి4 బంగారు కుటుంబాలతో పేదల భవిష్యత్తు మారిపోయిందా..? మహిళలంతా లక్షాధికారులుగా మారిపోయి బంగారు కుటుంబాలుగా తయారయ్యారా..? అనేక మంది ప్రజలు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు.. తమ కుటుంబాల నిరాదరణకు గురికావడంతోనూ... కన్నబిడ్డలు ఆస్తి తీసుకొని తరిమేస్తేనో..చివరి దశలో ఎవరూ లేక పోవడంతోనే భిక్షాటన చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

◆కుటుంబాల నిరాదరణ
◆అన్నం కోసం..జోలి
◆భిక్షాటన జిఒపై ఆవేదన


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
LAW (E) DEPARTMENT
G.O.MS.No. 58
ORDER:
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)
GOTTAPU PRATIBHA DEVI
APPENDIX

ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 58

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ ఇప్పుడు అటు ప్రజల్లోనూ, ఇటు భిక్షాటన చేసే నిరుపేదల్లో ఆందోళన, ఆశ్చర్యం కలిగిస్తుంది. గత నెల 27న ప్రభుత్వం స్పెషల్ సెక్రటరీ జి. ప్రతిభా దేవి పేరుతో జిఒ ఎంఎస్ నెం.58 విడుదలైంది. బిగ్గింగ్ యాక్ట్ 2025 గవర్నర్ ఆమోదం వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ జిఒ తీసుకురావడం వెనుక కారణాలు తెలియడం లేదు. జిల్లా వ్యాప్తితంగా ఎనిమిది నియోజకవర్గాల్లో 24.60 లక్షల జనాభా ఉన్నారు. అందులో అనధికార లెక్కల ప్రకారం ఐదు వేల మంది వరకు భిక్షాటన చేస్తుంటారని అంచనా ఉంది. గతంలో కరోనా సమయంలో నిరాదరణకు గురైన పేదలకు ప్రభుత్వం చేయూత అందించింది. ఆత్మకూరు బస్టాండ్, రైల్వే స్టేషన్, బస్టాండ్, బారాషాహీద్ దర్గా, ఇతర దేవాలయాలు, మసీదు, అన్ని చోట్ల ప్రతినిత్యమూ కనిపిస్తుంటారు. అందులో ఎక్కువ మంది కుటుంబాల నిరాదరణ లేక పోవడం, కన్నబిడ్డలు ఇంటి నుంచి గెంటేయడం, పిల్లలు లేకపోవడం, వంటి కారణాలతో భిక్షాటన చేస్తున్నారు. హిజ్రాలు షాపులకు తిరుగుతూ నగదు అడుగుతున్నారు. కొందరు అన్నం, బియ్యం తీసుకుంటారు.ఒక్క పూట అన్నం కోసం జోలిపడుతున్నవారు ఉన్నారు. కొందరు నెల్లూరు నగరంలో చిన్నపిల్లలు, వృద్ధుల చేత భిక్షం ఎత్తించి సొమ్ము చేసుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వం ఈ జిఒపై విధివిధానాలు ప్రకటించలేదు. ఈ నిర్ణయంతో హిజ్రాలు, నిరుపేదలు, భిక్షాటన చేసే వారు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఇటీవల కాలంలో తీసుకొచ్చిన అనేక పథకాలతో పేదరికం లేకుండా పోయిందనే భ్రమల్లో ఉందని తెలుస్తోంది. విజన్ 2047 అమలు, పింఛన్లు, పి4, బంగారు కుటుంబం, ఉచిత ఆర్‌టిసి బస్సు, అన్నదాత సుఖీభవ, డ్వాక్రా రుణాలు, ఈ పథకాల అమలుతో పేదరికం తగ్గిపోయిందని భావించే ఈ నిర్ణయం తీసుకున్నారని భావిస్తున్నారు. రాష్ట్రంలో అంతటి పరిస్థితి లేదని, జిల్లాలోనూ ప్రజల జీవన స్థితిలో పెద్దగా మార్పులేదని చెబుతున్నారు. ఈ నిర్ణయం పట్ల ఆందోళన, అసంతృప్తి, ఆక్రోశం, కనిపిస్తోంది.

పెంచిన బిడ్డలు తరిమేశారు...!

వడ్డి పోలయ్య.. కొండూరు పాళెం, బుచ్చి

నాది బుచ్చిరెడ్డిపాళెం మండలం, కొండూరు పాళెం గ్రామం , పిల్లలు లేరు. అన్నపిల్లను పెంచాను. నాకు ఉన్న ఆస్తి మొత్తం తీసుకున్నారు. నన్ను తరిమేశారు. ఎవరూ లేక రోజూ నెల్లూరులో భిక్షాటన చేసుకుంటున్నాను. ఎవరో ఒకరు అన్న పొట్లాలు ఇస్తారు . . లేదంటే రాగి సంగటి ముద్ద తీసుకుంటాను.. ఆసుపత్రులు, దేవాలయల వద్ద అన్న దానం చేస్తే అక్కడ ఒక ముద్ద తిని కాలం గడుపుతున్నాను..తినడానికి తిండి లేక భిక్షాటన చేసుకోవాల్సి వస్తుంది..

వడ్డీ పోలయ్య

బిడ్డను పెంచుకోవడానికే భిక్షాటన

కాయమ్మ.. ఇందిరమ్మ కాలనీ, నెల్లూరు

మాది కర్నూలు జిల్లా అక్కడ పనులు లేకపోవడంతో నెల్లూరు వచ్చేశాం. నా భర్త చనిపోయాడు. ఒక బిడ్డ మంచం పట్టాడు. ఒకరు తన కుటుంబం చూసుకుంటున్నారు. ఒకప్పుడు వరి పొలాల్లో పనులకు వెళ్లేదాన్ని ఇప్పుడు అవి లేవు. అందుకే ఇంటింటికి వెళ్లి భిక్షాటన చేస్తున్నా రోజంతా రూ.50 లేదా రూ.60 వస్తుంది . ఎవరూ పెద్దగా భిక్షం వేయడం లేదు. బతకడానికి, నా బిడ్డకు అన్నం పెట్టడానికి ఈ పనిచేస్తున్నాను. అన్ని ఉంటే ఇలా ఎందుకు చేస్తాం. ప్రభుత్వం ఈ నిర్ణయం సరైందికాదు.

కాయమ్మ

'మా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టారు..!

కావలి నియోజకవర్గంలోని టిడిపిలోని విభేదాలు లోకేష్ రాకతో మరింత ముదిరాయి...రెండు గ్రూపులుగా పార్టీ చీలిపోయి లోకేష్ ఎదుట బలప్రదర్శన చేశారు..మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులు లోకేష్ ఎదుట కన్నీరు పెట్టుకున్నారు.. తన కుటుంబం దు:ఖంలో ఉంటే చెడు ప్రచారం చేశారని, మరింత బాధపెట్టారని, ఎంఎల్ఏ కావ్య కృష్ణారెడ్డిపై ఫిర్యాదు చేశారు...అందుకు సంబంధించిన ఆధారాలు చూపించారు...తప్పు చేసిన వారిపై చర్యలు ఉంటాయని, మీ కుటుంబాన్ని రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు...అంతకు ముందు ముసునూరు టోల్ ప్లాజా వద్ద కావ్య కృష్ణారెడ్డి స్వాగతం పలికారు. జేజేలు, భారీ పూల మాలను లోకేష్ సున్నితంగా తిరస్కరించినట్లు తెలిసింది.. లోకేష్ రాకతో కావలి టిడిపిలోని విభేదాలు సర్దుకుంటాయని భావించినా అవి మరింత పెరిగినట్లు కనిపిస్తున్నాయి. ఏం జరుగుతుందో చూడాలి..

-లోకేష్ ఎదుట మాలేపాటి కుటుంబం కన్నీరు..
-ఎంఎల్ఏ 'కావ్య' పై ఆధారాలతో ఫిర్యాదు
-కృష్ణారెడ్డి తీరుపై లోకేష్ అసంతృప్తి
-చర్యలు తప్పవంటూ హెచ్చరిక
-"మాలేపాటి" కుటుంబానికి భరోసా

మాలేపాటి కుటుంబాన్ని పరామర్శిస్తున్న లోకేష్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ ఇటీవల మృతి చెందిన మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. విజయవాడ నుంచి రోడ్డు మార్గాన దగదర్తిలోని ఆయన నివాసానికి చేరుకున్నారు.ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. మాలేపాటి సుబ్బానాయుడు సోదరులు రవీంద్ర నాయుడు, సుధాకర్‌నాయుడు, కుమారుడు లోకేష్, భార్య, కుమార్తె, శ్రీహరినాయుడుతో ఇంట్లో సుమారు 45 నిమిషాలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తన కుటుంబానికి జరిగిన అన్యాయన్నా వారు లోకేష్‌కు వివరించారు. తన భర్త చనిపోతే ఎంఎల్ఏ కావ్య కృష్ణారెడ్డి తన అనుచరులతో సోషల్ మీడియాలో ఆయనపై అసత్య ప్రచారాలు నిర్వహించారని, భాను మరణంతోనూ రాజకీ యం చేశారని, కుటుంబానికి చెడ్డపేరు వచ్చేలా ప్రచారం చేశారని లోకేష్‌కు తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆధారాలతో సహా ఆయనకు చూపించారు. ప్రింట్ కాగితాలు అందచేసినట్లు తెలిసింది. సుబ్బానాయుడు భార్య భవాని లోకేష్‌ను పట్టుకొని బోరున విలపించినట్లు సమాచారం. దీంతో ఆవేదనకు గురైన లోకేష్ తప్పకుండా తప్పుచేసిన వారిని వదిలిపెట్టే పరిస్థితి లేదని, విచారించి చర్యలు తీసుకుంటానని ఓదార్చి హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇదే విషయాన్ని ఆయన మీడియాకు చెప్పారు. తనకు అంతా తెలుసునని, అనేక సార్లు తన వద్దకు వచ్చిన విషయాలు చెప్పారని, చెప్పినట్లు తెలిసింది. మీ కుటుంబాన్ని రాజకీయంగా ఉన్నత స్థాయికి తీసుకొచ్చే బాధ్యత తనదని, ఎవరూ ఆధైర్య పడవద్దని భరోసా ఇచ్చినట్లు సమాచారం. మాలేపాటి ఇంటి వద్ద జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఎండి ఫరూక్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ఎంఎల్ఎలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంఎల్‌సిలు బి.రామ్ భూపాల్‌రెడ్డి, బల్లి కళ్యాణ చక్రవర్తి, కోట ంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాకర్ల సురేష్, ఇంటూరు నాగేశ్వరరావు , పాశం సునీల్‌కుమార్, విజ యశ్రీ, పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి లోకేష్‌ను కలిశారు.

లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న 'కావ్య'

"కావ్య"పై లోకేష్ అసహనం...!

కావలి ఎంఎల్ఏ కావ్య కృష్ణారెడ్డి పై టిడిపి యువ నేత నారా లోకేష్ అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబం విషాదంలో ఉందని పరామర్శిం చడానికి గురువారం ఆయన దగదర్తి వచ్చారు. ఈ సమయంలో కావ్య కృష్ణారెడ్డి తన అను చరులతో ముసునూరు టోల్‌ప్లాజా వద్ద లోకేష్‌కు భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. రోడ్డంతా ప్లెక్సీలు ఏర్పాటు చేయడంతోపాటు భారీగా జనాన్ని తీసుకొచ్చారు. క్రేన్ సహాయంతో భారీ గజమాల వేయడానికి ప్రయత్నం చేశారు.. " కావ్య జిందాబాద్...లోకేష్ జిందాబాద్ " అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో లోకేష్ అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వద్దని నివారించడంతోపాటు, గజమాల వద్దని సున్నితంగా తిరస్కరించారు. లోకేష్ తనతోపాటు ఎంఎల్ఏ కావ్యను తీసుకొస్తారని కొందరు ఆశపడినట్లు తెలిసింది. వస్తే వివాదం మరింత ముదురుతుందని గ్రహించిన లోకేష్ ఎంఎల్ఏను కారు దిగమని చెప్పి అక్కడ నుంచి దగదర్తి వెళ్లిపో యారు. చావు ఇంటికి వెళుతోన్న సమయంలో బల ప్రదర్శన చేయడం, జిందాబాద్‌లు, గజమాలలు ఎమిటిని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అనంతరం తిరుగు ప్రయాణం లోనూ టోల్‌ప్లాజా వద్ద ఎంఎల్ఏ లోకేష్‌కు వీడ్కోలు పలికారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పి అజితా వీడ్కోలు పలికారు..

వైసిపి కార్యాలయంలో సంబరాలు

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్

వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర నేటికి ఎనిమిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం స్థానిక డైకాస్ రోడ్ లోని వైసిపి కార్యాలయంలో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-కందుకూరు

టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం సిఇసి విద్యార్థి జి సంతోష్ రాజ్యాంగ దినోత్సవ సంబరాలు సందర్భంగా ప్రభుత్వం అధీకతంగా నిర్వహించిన క్విజ్,వ్యాసరచన, వక్తృత్వం, పోటీలలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు. బుధవారం నెల్లూరులోని కెవిఎస్ జూనియర్ కళాశాలలో డిఐఇఒ తరపున ఆ కళాశాల ప్రిన్సిపల్ సంతోష్‌కు బహుమతిని ప్రదానం చేశారు. విద్యార్థి సంతోష్ రాష్ట్ర స్థాయిలో త్వరలో జరిగే పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని పొందినట్లు టి ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి తెలిపారు. ఈ నేపథ్యంలో సంతోష్‌ని కళాశాలలో అభినందించారు

పెంచలరావుకు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ఎన్‌జిఓ హోంలో ఇటీవల మృతి చెందిన ఏపి జెఏసి జిల్లా చైర్మన్ ఏపీ ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావుకు పలువురు ఘన నివాళి అర్పించారు. గురువారం నిర్వహించిన సంతాప సభకు హాజరై ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, జిల్లా సెక్రెటరీ కమల్ కిరణ్ ,జిల్లా నాయకత్వం నివాళులర్పించారు. ఎపి హంస జిల్లా ట్రెజరర్ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

ఆర్అండ్‌బి సర్కిల్ కార్యాలయం వద్ద ఉద్యోగుల తమ న్యాయమైన సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు ఎస్ఎం. రత్నం, ఎన్. రాము, కె.శంకర్ బాబు ,ఎండి. షబ్బీర్ అహ్మద్, జి.సురేష్ బాబు, పి, కృష్ణయ్య, రాజా పాల్గొన్నారు.

తుపాన్ బాధితులకు 'రెడ్‌క్రాస్' చేయూత

ప్రజాశక్తి-కందుకూరు : మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఇల్లు దెబ్బతిన్న విప్పగుంట రోడ్డు వ్యవసాయ మార్కెట్ పక్కన నివసిస్తున్న పేదలకు కందుకూరు సబ్ డివిజన్ రెడ్‌క్రాస్ తరపున వంట సామాగ్రి, టార్పాలిన్ పట్టలు, దోమతెరలు, రగ్గులు ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ కే అనూష చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. అనూష మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. చన్నా రామాంజనేయులను ఆమె అభినందించారు. డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు చేతుల మీదుగా ఇద్దరికీ వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. కందుకూరు సబ్ బ్రాంచ్ రెడ్ క్రాస్ చైర్మన్ చన్నా రామాంజనేయులు,డాక్టర్ వైష్ణవి, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, చిలకపాటి మధు, మాధవ, ఆశా వర్కర్లు కరిమున్నిషా ఉన్నారు.

కందుకూరును 'ప్రకాశం'లో కలపాలి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలపాలని కావలి పర్యటనకు రోడ్డు మార్గాన వచ్చిన ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్యులు, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకు కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మొచర్ల వద్ద స్వాగతం పలికిన సందర్భం లో కందుకూరు జే ఏ సి నేతలు కలసి వినతి పత్రం సమర్పించారు మాజీ శాసన సభ్యులు దివి శివరాం, జేఏసి, తెదేపా, బీజేపీ, సిపిఐ, జనసేన పార్టీల నాయకులు బెజవాడ ప్రసాద్, పాలిటి కోటేశ్వరరావు, దామా మల్లేశ్వరరావు, ఘట్టమనేని హరిబాబు, చిలకపాటి మధుబాబు, గోకరాజు మదన్,చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, గోచిపాతల మోషే, చుండూరి శ్రీను,కొత్తూరి సుధాకర్, రాఘవులు, మువ్వల భూషయ్య ఉన్నారు.

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా

యువత ఉద్యమించాలి

డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వక్తలు పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు

సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం, అత్యాచారాలు వంటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా డివైఎఫ్ఐ యువతను ఏకం చేసి పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహ పేర్కొన్నారు. డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగర్ నియోజకవర్గ పరిధిలోని జాకీర్ హుస్సేన్ నగర్ ఎన్టీఆర్ నగర్ బాలాజీ నగర్ లలో గురువారం డివైఎఫ్ఐ పతాక ఆవిష్కరణలు, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు మాట్లాడుతూ అందరికీ విద్య, అందరికీ ఉపాధి నినాదంతో దేశంలో యువతీ యువకుల అభ్యున్నతి కోసం, ఐక్యత కోసం కృషి చేస్తూ యువతలో దేశభక్తి భావాలు పెంచుతూ దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేయాలని 1980లో డివైఎఫ్ఐ ఏర్పడిందన్నారు. నాటి నుంచి యువతరం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూ రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్య నియంత్రణకు పర్యావరణం పరిరక్షణ కోసం విద్యార్థులకు యువతకు అవగాహన కల్పించేందుకు పాఠశాలలో కళాశాలలో అవగాహన సదస్సులు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కిసాన్ నగర్‌లో డివైఎఫ్ఐ జెండాను పట్టణ నాయకులు రాహిల్, ఎన్‌టిఆర్ నగర్ లో డివైఎఫ్ఐ జెండాను నగర కమిటీ సభ్యులు కళ్యాణ్ స్థానిక15వ డివిజన్ బాలాజీ నగర్ లోని సిపిఎం ఆఫీస్ సెంటర్‌లో డివైఎఫ్ఐ జండాను నగర అధ్యక్షులు తిరుపతి జగదీష్ ఆవిష్కరించారు. నాయకులు జి.సురేంద్ర, రాజేష్, హర్ష డివైఎఫ్ఐ మాజీ నాయకులు పి.సూర్యనారాయణ, ఆవుల పెంచలయ్య, అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌కే రియాజ్, రవూఫ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మాట్లాడుతున్న రూరల్ డిఎస్‌పి శ్రీనివాసరావు

అండర్‌పాస్ బ్రిడ్జి సాధనకు విస్తృత పోరాటం

ప్రజాశక్తి-నెల్లూరు : చింతారెడ్డి పాళెం జంక్షన్ ప్రాంతంలోని జాతీయ రహదారిపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇవ్వాలని, ప్రజా సమస్య పరిష్కారం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ నెల 16వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించ తలపెట్టిన మానవహార కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అండర్ పాస్ బ్రిడ్జి సాధన పోరాట కమిటీ పిలుపు నిచ్చింది. గురువారం అండర్ పాస్ బ్రిడ్జి సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ జరిగింది. కార్యక్రమానికి రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసులు, విశ్రాంతి అడిషినల్ డిఎస్‌పి రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నిత్యమూ ఆ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, దీని వల్ల నెలలో రెండు నుంచి మూడు మరణాలు సంభవిస్తున్నాయన్నారు. కుటుంబంలో ముఖ్యమైన వారు మృతి చెందడం, మరి కొంత మంది తీవ్రంగా గాయపడి అంగవైకల్యం చెందడం కారణంగా పలు కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయన్నారు. ప్రజలు చేస్తున్న పోరాటానికి అధికారులు స్పందించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అండర్ పాస్ బ్రిడ్జి సాధన పోరాట కమిటీ కన్వీనర్ కాయంబు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ మానవహారం జాతీయ రహదారి నుంచి ముత్తుకూరు గేట్ సెంటర్ వరకు నిర్వహిస్తున్నామన్నారు. పాస్టర్ రాజశేఖర్, కోట గురుబ్రహ్మం, శంకర్, విశ్రాంతి డిఎస్‌పి సురేష్, సిపిఎం నాయకులు కట్టా సతీష్, జూదాల సుధాకర్, స్థానికులు ఉన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని, 60 సంవత్సరాలు నిండిన మున్సిపల్ కార్మికుల కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, చనిపోయిన వారసులకి ఎక్స్‌గ్రేషియా, వారి బిడ్డలకు ఉద్యోగం ఇవ్వాలని గత 14 రోజుల సమ్మె కాలపు జీతం చెల్లించాలని నగరపాలక సంస్థ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా మూడో రోజుకి చేరుకుంది. గురువారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. సుజాతమ్మ, దేశ మూర్తి మాట్లాడారు. అధికారులు స్పందించి వెంటనే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు కె.పెంచల నరసయ్య, కత్తి శ్రీనివాసులు, కొండా ప్రసాద్, ఎం. సుధాకర్, మాల కొండయ్య, కోటేశ్వరరావు, సూర్యనారాయణ, సురేషు, మోహన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం. సునీల్, వజ్రమ్మ, రమా, ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మెప్మా సిబ్బందికి సూచనలు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

జిల్లా హెచ్‌ఆర్పీలతో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి లీలారాణి గురువారం మెప్మా జిల్లా కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. బి. లీలారాణి హెచ్ ఆర్ పి జాబ్ చార్ట్, మహిళా ఆరోగ్య సమితుల బలోపేతం, సఖి సురక్ష ప్రోగ్రామ్‌కి పేషంట్ల మొబైల్ స్టేషన్ల గురించి, ప్రభుత్వ వైద్య సంస్థలతో కలిసి పనిచేయడం, తదితర అంశాలపై సమీక్షించారు. ప్రతి ఒక్కరూ విధుల పట్ల శ్రద్ధగా ఉండాలని సూచించారు. నెల్లూరు, కావలి కందుకూరు మున్సిపాలిటీల హెచ్‌ఆర్‌పిలు, నెల్లూరు జిల్లా మెప్మా టి ఈ హెచ్ ఎన్ కాంతయ్య హాజరయ్యారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే

ప్రాణాలు కాపాడొచ్చు..

అంకాలజిస్ట్ డాక్టర్ జి. రంగారామన్

ప్రజాశక్తి-నెల్లూరు

కేన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించడం వల్ల ప్రాణ హానిని నివారించడం సాధ్యమవుతుందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, జీఐ ఆంకాలజిస్ట్ జి.రంగారామన్ అన్నారు. గురువారం మెడికవర్ వైద్యశాలలో గ్యాస్టిక్ కేన్సర్ వ్యాధిపై రోగులకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్‌లో ప్రపం చవ్యాప్తంగా గ్యాస్టిక్ కేన్సర్ అవగాహన నెలగా పిలుచు కుంటామని, అందులో భాగంగా మెడికవర్ హాస్పిటల్స్ భారతదేశ ప్రజల్లో ఈ వ్యాధిపై అవగాహన పెంపొందించేందుకు సదస్సులు నిర్వహిస్తుందన్నారు. నగరంలోని మెడికవర్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉండటం వల్ల ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు త్వరితగతిన పూర్తి చేయడం సాధ్యమవుతుందన్నారు. గ్యాస్టిక్ కేన్సర్‌ను ముందుగానే గుర్తించడం అంటే కేవలం వ్యాధిని చికిత్స చేయడం కాదని, మన ప్రాణాలను, మన భవిష్యత్తును కాపాడడటమే అన్నారు.


డాక్టర్ జి రంగారామన్

రోడ్డు ప్రమాదంలో 10 మందికి గాయాలు

ప్రజాశక్తి - ఉలవపాడు:

ఉలవపాడు మండలం, గ్రామ పరిధిలో ధరణి వే బ్రిడ్జి సమీపంలో జాతీయ రహదారిపై గురువారం జరిగి రోడ్డు ప్రమాదం లో 10మంది మహిళలకు గాయాలయ్యాయి. ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ అలగాయపాలెం ఎస్సీ కాలనీ కి చెందిన పదిమంది మహిళలు ఆటోలో మోచర్ల లో జరుగుతున్న మంత్రివర్యులు నారా లోకేష్ పర్యటనకు వెళుతున్న సమయంలో ముందు వెళ్తున్న ఆటోను వెనుక వైపు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో పదిమంది గాయాలయ్యాయి.తీవ్ర గాయాలైన నలుగు మహిళలను 108 అత్యవసర వాహనములు ఒంగోలు వైద్యశాలకు తరలించారు. మరి కొంతమంది మహిళలను ఉలవపాడు లోని ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స కోసం తరలించారు ఉలవపాడు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

క్షతగాత్రులకు పరామర్శ

ఉలవపాడు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, వారు కోలుకునే వరకు అన్ని విధాల అండగా ఉంటామని ఎంఏఏ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఆటో ప్రమాదంలో గాయపడి ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నేతలతో ఒంగోలులోని రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

30 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా నిలబడేలా నిర్ణయాలు తీసుకుంటుందని ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు, వైసిపి నాయకుడు మురారిశెట్టి శ్రీకాంత్, తన అనుచరులతో కలిపి ఎమ్మెల్యే నాగేశ్వరావు సమక్షంలో బుధవారం రాత్రి టిడిపి పార్టీలో చేరారు. పట్టణంలోని పెద్ద బజారులోని రామాలయం కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వారందరికీ కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్ణారెడ్డి పాల్గొన్నారు.

చేనేత కార్మికుల ధర్నా

ధర్నా చేపడుతున్న చేనేతలు

ప్రజాశక్తి-నెల్లూరు : మొంథా తుపాను కారణంగా చేనేత కార్మికులకు సహాయార్థంగా బియ్యం, నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తున్నారు కాని మండలంలో మనుబోలు, చెర్లోపల్లి గ్రామాలలో చేనేత కార్మికులకు ఈ సరుకులు ఇవ్వలేదని గురువారం మనుబోలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వారిని అడగగా హ్యాండ్లూమ్ డైరెక్టర్, లిస్ట్ పంపనందువల్ల మీకు అందలేదని తెలియజేశారన్నారు. ఏ కారణం చేత పంపలేదు దానిపై తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కి అర్జీ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కలికల వెంకటేశ్వర్లు, మనుబోలు చేనేత కార్మికుల వార్డ శ్రీనివాసులు, పప్పల శేషయ్య, కన్నా వెంకటరమణయ్య, కల్లూరు శ్రీహరి, కన్నా వెంకటేశ్వర్లు, మనుబోలు, చెర్లోపల్లి చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తలారి దేవదానం మద్దతు తెలియజేశారు.

పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి-కోవూరు : ఎస్‌పి డాక్టర్ అజిత వేజెండ్ల కోవూరు సర్కిల్ కార్యాలయం, కోవూరు పోలీస్ స్టేషన్లను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణ, చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించిన ఆమె, పచ్చదనాన్ని పెంపొందించే మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం స్టేషన్ ప్యాక్, సిసి కెమెరా పనితీరును పరిశీలించారు, స్టేషన్ పరిధిలో నేరప్రవర్తన, సమస్యాత్మక ప్రాంతాలపై వివరాలు తెలుసుకున్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలను వెలికి తీసే విధంగా బోధన ఉండాలని ఎంఇఒ టి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం స్థానిక మండల పరిషత్ పాఠశాల ఎస్.బి.పాళెంను తనిఖీ చేశారు. అందులో భాగంగా విద్యాశాఖ అధికారి అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ ఉపాధ్యాయులు బోధన విధానాలను అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలను నైపుణ్యాలను వెలికి తీసే విధంగా సులభరీతిలో ఉండాలని పలు సూచనలు చేశారు. పాఠశాల అన్ని రికార్డ్స్, ప్రభుత్వ పరిశీలన రికార్డ్ ఎప్పటికప్పుడు అప్డేటెడ్‌గా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ బాషా పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం 7వ తేదీ శుక్రవారం ఎంపిపి బోయిళ్ల పద్మజారెడ్డి అధ్యక్షతన నిర్వహించబడునని ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ మునిరత్నం తెలియజేశారు. కావున ఈ సమావేశంకు ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచులు, అధికారులు తప్పక హాజరు కావలసిందిగా కోరారు. సమావేశంలో మండలంలోని ఎన్ఆర్ఇజిఎస్ పనులు, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, తాగునీరు, గృహ నిర్మాణ, వ్యవసాయ, జల వనరుల శాఖ, ఐసిడిఎస్ శాఖలపై సమీక్ష నిర్వహిస్తామని, అధ్యక్షుల అనుమతితో ఇతర అంశాలపై చర్చలు నిర్వహిస్తామని తెలిపారు.

విద్యార్థులకు సైన్స్ ప్రాజెక్టులపై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని విశ్వ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు వారు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టుల గురించి వివరించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు పలువురిని ఎంతగానో ఆకర్షించాయన్నారు. కార్యక్రమంలో స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ వి.ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్.ప్రసంగి, మండల జనవిజ్ఞాన వేదిక నాయకులు వేము.పెంచలయ్య, పాఠశాల కరస్పాండెంట్ షేక్.ఖాదర్‌వలీ, డైరెక్టర్లు షేక్.జీలానీ, షేక్.బాజావలీ, ప్రధానోపాధ్యాయులు జి.పెంచలప్రసాద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

ప్రజాశక్తి-విడవలూరు : విడవలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపును గురువారం విడవలూరు గ్రామంలోని మన్నుపాటుపేట ప్రాంతం నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ బీడీ దీనదయాళ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విడవలూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ హరికృష్ణ, సూపర్‌వైజర్ సురేష్ విచ్చేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పిఒ ఎ.సునీల్ కుమార్, అధ్యాపకులు సతీష్, సురేష్, కోటేశ్వరరావు, బంగారు వెంకటేష్, వెంకటేశ్వర్లు, సాంబశివరావు, చరణ్‌గౌడ్, వెంకటేశ్వరమ్మ, నాగవర్ధని, తిరుమల, భాను, సుబ్రహ్మణ్యం, కృష్ణవేణి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల కేంద్రంలోని స్థానిక దర్గాసెంటర్లోని వాళ్ళ లాడ్జి రూమ్ బుక్ చేసుకొని, నిరంతరం పేకాట ఆడుతూ ఉన్నారని పక్కా సమాచారంతో రెడ్ హ్యాండెడ్‌గా నలుగురిని పట్టుకున్నట్లు స్థానిక ఎస్‌ఐ ఎ.సైదులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన హజరత్ నాయబ్ రసూల్ దొరసాయన్న వెలసి ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలా రూములు బాడుగ తీసుకొని, విచ్చలవిడిగా పేకాట ఆడుతూ, కుటుంబాలను వ్యర్థం చేసుకోవడం, ఇలా యువకులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకూడదని హితవు పలికారు. అదేవిధంగా పలు లాడ్జీల యజమానులతో ఎస్‌ఐ మాట్లాడుతూ ఎవరు కంటే వారికి రూములను ఇవ్వరాదని, మద్యపానం, జూదం, అసాంఘిక కార్యక్రమాలకు ఇలాంటి ఇవ్వరాదని, మరలా ఇలా పునరావృతం అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రూమ్ తీసుకునే వారి ఆధార్ కార్డులను కచ్చితంగా నమోదు చేయాలని తెలియజేశారు. ఎప్పుడు ఎక్కడైనా సరే ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా తమకు కాల్ చేయాలని మండల ప్రజలకు తెలియజేశారు.

ప్రభుత్వం దిగిరావాలి : వైసిపి

ప్రజాశక్తి-ముత్తుకూరు : రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు ప్రయివేటీకరణ వ్యతిరేకిస్తూ వైసిపి చేపట్టిన కోటి సంతకాల ప్రజాఉద్యమంతో రాష్ట్ర ప్రభుత్వం దిగి రావాలని పొదలకూరు మండలంలోని సర్పంచ్ దువ్వూరు హరికృష్ణ రెడ్డి అన్నారు. గురువారం పంచాయతీలో సర్పంచ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేసి ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దువ్వూరు కోదండరామిరెడ్డి, సన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి, సుధీర్, వార్డు సభ్యులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించండి..

ప్రజాశక్తి-కొడవలూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో నెల్లూరు డివిజన్ అభివృద్ధి అధికారిని అనిత గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పిజిఆర్ఎస్ అర్జీల వెంటనే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని గ్రామ అందరిని కోరారు. అధిక శాతం రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుంచి అర్జీలు ఉన్నందున ఆ అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించవలసిందిగా సూచించారు. తహశీల్దార్ స్ఫూర్తిరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సారాంపాని, ఎంపిడిఒ వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి శివాలయంలో కార్తీక పౌర్ణమి దీపోత్సవ వేడుకలు నిర్వాహకులు గోపిరెడ్డి వెంగల్ రెడ్డి, కృష్ణకుమారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. చుట్టుపక్కల గ్రామాల్లో నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో శివాలయం కిక్కిరిసింది. అర్చకులు శివ పార్వతుల కళ్యాణం నిర్వహించిన అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు. చిన్నారి దేవీప్రసన్నరెడ్డి శివ తాండవ నృత్యం భక్తులు తిలకించి తీరా చూశారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల, పడమటికంభంపాడు, ఉప్పలపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఇ.శైలజాకుమారి పాల్గొని మాట్లాడుతూ రబీ సీజన్‌కు అనువైన వరిరకాలు ఎన్ఎల్ఆర్ 34449, ఐసిఎం 1638, ఆర్ఎన్ఆర్ 15048, ఎంటియు 1010 తక్కువ కాలపరిమితి గల రకాలను రబీ సీజన్‌లో వేసుకోవచ్చన్నారు. విస్తరణ అధికారి కృష్ణవేణి, వివిఎ జ్యోత్స్న, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

మైనర్లకు బైకులిస్తే కేసులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : మైనర్లకు బైకులు ఇచ్చి రోడ్లమీదకు పంపితే అందుకు కారణమైన తల్లిదండ్రులు, బంధువులపై కేసులు నమోదు చేస్తామని బుచ్చిరెడ్డిపాళెం సిఐ శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహం సెంటర్లో గురువారం ద్విచక్ర వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో పలువురు మైనర్లను ఆపి బైకులను స్వాధీనపరుచుకొని వారి తల్లిదండ్రులకు ఆయన సమాచారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, బంధువులు మైనర్లకు బైకులు, ఆటోలు ఇచ్చి రోడ్లమీదకు పంపితే వారు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆయనతోపాటు ఎస్‌ఐ సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఫోన్లకు దూరంగా ఉండాలి

- ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-ముత్తుకూరు

విద్యార్థులు ఫోన్లకు, దూరంగా ఉండాలని అప్పుడే ప్రతి విద్యార్థికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జెడ్‌పి హైస్కూల్‌లో ఆవాజ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 15న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం 95వ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంకు జెడ్‌పి హైస్కూల్ ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు తాతాచార్యులు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంకు ఎస్ఐ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థుల్లోనూ ఏదో ఒక గొప్ప నైపుణ్యం ఉంటుందని, ఆ నైపుణ్యం

బహుమతులు ప్రదానం చేస్తున్న ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి

ద్వారా సమాజానికి, దేశానికి ప్రతిఒక్కరూ ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. విద్యార్థులు గురువులు చెప్పే పాటాలను శ్రద్ధగా వినాలన్నారు. మంచి క్రమశిక్షణలో మంచి విద్యార్థులుగా తయారై ఉన్నత స్థానాలకు వెళ్లారని తెలిపారు. అనంతరం ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్.రషీద్ మాట్లాడుతూ విద్యార్థులను చదువులలో ప్రోత్సహించేందుకు ఆవాజ్ మైనారిటీ డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. అటువంటి పోటీ పరీక్షల్లో బాగా రాణిస్తే చేతిరాతతో పాటు, పరీక్షల్లో రాసే అలవాటుని చేసుకోవచ్చని మెదడుకి మరింత పదును పెట్టే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరేందుకు ఇప్పటినుంచి మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సోషల్ టీచర్ శ్రీనివాసులు, ఒకేషనల్ టీచర్ శశికుమార్, పిఇటి టీచర్ సుకుమార్ తోపాటు స్కూలు ఉపాధ్యాయులు, ఆవాజ్‌సభ్యులు షేక్.ఖాజా, షేక్ రహీం, షేక్ అక్బర్, షేక్ అల్లాభక్షు, షేక్ మొహిద్దీన్, ఇండస్ట్రియల్ కారిడాల్ సెక్రెటరీ జి.అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

'మాలేపాటి' కుటుంబానికి అండగా ఉంటాం..

- రాజకీయంగా ఎదిగేందుకు వెన్నుదన్నుగా నిలుస్తాం : మంత్రి లోకేష్

ప్రజాశక్తి-దగదర్తి

మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ఆ కుటుంబం రాజకీయంగా కూడా ఎదిగేందుకు వెన్నుదన్నుగా నిలుస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. గురువారం దగదర్తిలోని మాలేపాటి సుబ్బానాయుడు నివాసానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. భార్య మాలేపాటి భవాని, కుమారుడు లోకేష్, ఇతర కుటుంబసభ్యులను ఓదార్చారు. అన్నివిధాల తోడుగా ఉంటామని ధైర్యం చెప్పారు. మాలేపాటి సుబ్బానాయుడు, మాలేపాటి భానుచందర్ నాయుడు చిత్రపటాలకు మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ వంటి గట్టి కార్యకర్తలను కోల్పోవడం బాధాకరమన్నారు. మండల పార్టీ అధ్యక్షుడుగా, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా, నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా మాలేపాటి సుబ్బానాయుడు పార్టీపై నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేశారన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి సుబ్బానాయుడుతో మంచి పరిచయం ఉందన్న లోకేష్, కేబినెట్ మీటింగ్ వెంటనే సుబ్బానాయుడు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని, ఆసుపత్రికి వెళ్లి పరామర్శించానని, మంచి వైద్యం అందించాలని వైద్యులకు సూచించినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు సుబ్బానాయుడు మృతి చెందడం బాధాకరమని, పార్టీకి తీరనిలోటుగా ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బలమైన నాయకుడిని కోల్పోయామ న్నారు. యువగళం పాదయాత్రలో తనతో పాటు ఐదు రోజులు దగ్గరుండి ముందుకు నడిచాడని తెలిపారు. కార్యకర్తలకు టిడిపి ఎప్పుడూ అండగా ఉంటుందని గుర్తుచేశారు. కార్యకర్తలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన పార్టీ టిడిపి అని అన్నారు. రూ.135 కోట్లు కార్యకర్తల సంక్షేమానికి నిధి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాలేపాటి కుటుంబానికి అండగా మాత్రమే కాదు.. రాజకీయంగా పైకి తీసుకొచ్చేందుకు వ్యక్తిగతంగా తోడుగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ఎంఎల్ఎలు పల్లా శ్రీనివాసరావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, ఎంఎల్‌సిలు బల్లి కల్యాణ్‌చక్రవర్తి, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పోగ్రెస్ ఛాంపియన్ ఫార్మర్స్‌కు శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ సురేఖాదేవి

స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు, మర్రిపాడు, దుత్తలూరు 5 మండలాలలోని పోగ్రెస్ ఛాంపియన్ ఫార్మర్స్‌పై పొదలకూరు శాస్త్ర వేత్త ఎఆర్ఎస్ డాక్టర్ సురేఖాదేవి శిక్షణలో పాల్గొని ఆమె విత్తనశుద్ధి, వేసవి దుక్కుల వల్ల లాభాలు, మట్టి నమూనాల సేకరణ, వివిధ పంటలలో మేలైన రకాలు ఎంపిక గురించి అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా వనరుల కేంద్రం, నెల్లూరు వ్యవసాయధికారి రామ మోహన్ వివిధ పంటలలో వచ్చే తెగుళ్లు, పురుగు మందుల వాడకంపై అవగాహన కల్పించగా ఎడిఎ చెన్నారెడ్డి ప్రభుత్వ రాయితీ పథకాలు గురించి వివరించారు. అలాగే ఉద్యానశాఖ అధికారిణి జయశ్రీ మామిడి, బత్తాయి, బొప్పాయి పంటలలో యాజమన్య పద్ధతులు ఉద్యాన పంటల రాయితీ పథకాలను వివరించారు. కార్యక్రమంలో దుత్తలూరు మండల వ్యవసాయధికారి మధన్, వరికుంటపాడు ఎంఎఒ సునీల్, ఉదయగిరి ఎంఎఒ విజయభాస్కర్, మర్రిపాడు ఎంఎఒ కవిత, ఎఇఒ సుధీర్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ చేయాలని మంత్రికి వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి

విస్తీర్ణంలో పెద్దదిగా ఉండి, మూడు రెవెన్యూ డివిజన్లుగా విభజింప బడివున్న ఉదయగిరి నియోజకవర్గాన్ని ఉదయగిరి కేంద్రంగా ఒక రెవెన్యూ డివిజనుగా ఏర్పాటు చేయాలని కోరుతూ యుడిఎఫ్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేశారు. గురువారం నెల్లూరు జిల్లాలోని దగదర్తికి వచ్చిన సందర్భంగా వారు మంత్రిని కలిసి వంద కిలోమీటర్ల మేరకు విస్తరించి ఉన్న ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాలను కలిపి ఒక రెవెన్యూ డివిజన్ చేసేందుకు ఉదయగిరికి అన్ని అర్హతలున్నాయని వివరించారు. ప్రస్తుతం ఆత్మకూరు, కావలి, కందుకూరు రెవెన్యూ డివిజన్లలో ఉదయగిరి నియోజకవర్గాన్ని మూడు ముక్కలుగా విభజించి ఉన్నారన్నారు. దశాబ్దాలుగా వెనకబడిన ఉదయగిరి ప్రాంతాన్ని గత ప్రభుత్వం మరింత వెనక్కు నెట్టిందని గుర్తు చేశారు. జిల్లాల పునర్విభజనలో ఉదయగిరి జిల్లా ఉద్యమాన్ని లెక్క చేయక నియోజకవర్గంలోని మండలాలను చెల్లాచెదురు చేసి అన్యాయం చేసిందన్నారు. డివిజన్ల పునర్విభజనలోనైనా గత ఆరేళ్ల జరిగిన ఉద్యమాన్ని గుర్తించి ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ చేయాలని వారు కోరారు. అనంతరం ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌ను యుడిఎఫ్ ప్రతినిధులు కలిసి మరొక వినతిపత్రాన్ని ఎంఎల్ఎ ద్వారా మంత్రికి అందజేసి రెవెన్యూ డివిజన్ అవశ్యకతను మంత్రికి వివరించారు. కార్యక్రమంలో ఉదయగిరి డెవలప్మెంట్ ఫోరం ప్రతినిధులు శ్రీరామచంద్రమూర్తి, ఎండి ఖాజ, శ్రీను పాల్గొన్నారు.

'ప్రగతి' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముస్థాక్‌ను అభినందిస్తున్న దృశ్యం

విజవాడలో జరిగిన జాతీయస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలో ద్వితీయ విజేతగా ప్రగతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 7వ తరగతి విద్యార్థి ఎస్.కె.ముస్థాక్ కప్ సాధించాడని, ఆలాగే 2024 సంవత్సరంలో కూడా ప్రథమ విజేతగా నిలిచి కప్ సాధించాడని కరెస్పాండంట్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కరాటే మాస్టర్ రాంబాబు శిక్షణలో ఈ ఘనత సాధించారాని తెలిపారు. విజేతగా నిలిచిన విద్యార్థి ముస్థాక్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పంచాయతీలు అభివృద్ధి చెందడానికి సుస్థిరాభివృద్ధి 9 లక్ష్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో వెలుగు కార్యాలయంలోని సమావేశ మందిరాలలో గురువారం ఆత్మకూరు డివిజన్ స్థాయిలోని 9 మండలాల పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు, మండల పరిషత్ అధ్యక్షులకు 2030 నాటికి సాధించాల్సిన సుస్థిర స్థానిక అభివృద్ధి లక్ష్యాల గురించి రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 2030నాటికి అన్నిగ్రామ పంచాయతీల్లో 9అంశాలు అనగా పేదరికం లేని జీవనోపాధిని కలిగిన గ్రామ పంచాయ తీలుగా, ఆరోగ్య పంచాయతీలుగా, ప్రతి ఇంటికి నాణ్యామైన తాగునీటి సరఫరా ఉండే పంచాయతీలుగా, మహిళా సాధికార పంచాయతీలు

మాట్లాడుతున్న ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి

గా, బాల బాలికల స్నేహ పూరిత పంచాయతీలుగా, పర్యావరణ స్నేహ పూరిత పంచాయతీలుగా తీర్చిదిద్దే విధంగా ఏమాదిరిగా పరిపాలన కొనసాగాలనే విషయమై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రఫీఖాన్, డివిజనల్ పంచాయతీ అధికారి రమణయ్య, జిల్లా శిక్షణ వనరుల కేంద్రం నుంచి మహమ్మద్ జిలానిబేగ్, పంచాయతీ కార్యదర్శులు నరసింహులు, విజయ్‌కుమార్ శిక్షణ ఇచ్చారు.

అలరించిన చిన్నారుల నృత్యం

ప్రజాశక్తి-కావలి

డాక్టర్ డి.ఆర్. విశ్వోదయ బాలల దినోత్సవ సాంస్కృతిక పోటీలు డాక్టర్ రామ్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం జవహర్ భారతి ఎం.ఎం.హాలు పద్మ విభూషణ్ రతన్‌టాటా ప్రాంగణంలో శాస్త్రీయ, జానపద నృత్యాలు జరిగాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు అందరిని ఆకట్టుకుని అలరించాయి. విద్యార్థులు తమ ప్రతిభతో, అభినయంతో, హావభావాలతో పోటాపోటీగా అలరించారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ కుమార్ రెడ్డి, రామ్ సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, ఆర్గనైజర్ జక్కుల జ్యోతిశ్రీ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ మాల్యాద్రి, పీ ప్రసాద్ రెడ్డి, బ్రహ్మయ్య, శిరీష, అమరావతి పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా సూరిశెట్టి రామచంద్రయ్య, గుత్తి ఉషశ్రీ, నల్లూరు రామకృష్ణ, నల్లూరు ప్రశాంతి, వ్యవహరించారు.

మరో తిరుమలగా కొండ బిట్రగుంట..

ప్రజాశక్తి-బిట్రగుంట

కొండ బిట్రగుంట మరో తిరుమలగా విలసిల్లాలని కావలి ఎంఎల్ఎ కృష్ణా రెడ్డి ఆకాంక్షించారు. గురువారం అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి కొండ బిట్రగుంట బిలకూట క్షేత్రంలో జరుగుతున్న మహా ప్రాకారం నిర్మాణం,కోనేరు అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి ప్రణాళికలను ఇంజనీర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, కొండ బిట్రగుంట సీనియర్ నాయకులు రాయి విజయ్ యాదవ్, కావలి కాలువ చైర్మన్.కండ్ల గుంట మధు బాబు నాయుడు, యువత నాయకులు పోచిపాతల సంజయ్, ఆలయ కార్యదర్శి, ఎస్ఐ ప్రభాకర్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

'మేధా' విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరులోని శ్రీ మేధా ఇంగ్లీషు మీడియం పాఠశాలలో చదువుతున్న ఎం.వి. జస్విత ప్రజ్ఞ విజయవాడలో నిర్వహించిన 24వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ఆరెంజ్ కేటగిరి కటా ఈవెంట్‌లో ప్రథమస్థానం సాధించారు. మూర్తిరాజు కళ్యాణ్ చక్రవర్తి, ప్రవల్లిక కుమార్తె జస్వితప్రజ్ఞ ఇలా ప్రథమస్థానంలో నిలవడంతో ఈ సందర్భంగా ఆమెను, కోచ్ ఉసురుపాటి రాంబాబును పాఠశాల ప్రధానోపాధ్యాయులు టిసి సుబ్బయ్య, అభినందనలు తెలిపారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న ఇఒపిఆర్‌డి మోహన్‌రావు

స్వర్ణ పంచాయతీ సర్వేపై సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి

స్వర్ణ పంచాయతీ సర్వేలు వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశంను ఇఒపిఆర్‌డి ఎస్.మోహన్‌రావు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక స్త్రీశక్తి భవనంలో 17 పంచాయతీల కార్యదర్శులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి పంచాయతీల వారీగా జరిగిన అభివృద్ధి చేపడుతున్న సర్వేను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ స్వర్ణ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామాలలో ప్రజల నుండి ఆధార్ నెంబర్లు వారి సెల్ నెంబర్లను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి ఈ సర్వేను త్వరతిగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కరిముల్లా, నాగూర్ బీ, శ్రీను, వెంకటరమణ, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి

బైక్ యాక్సిడెంట్‌లో మంచం పట్టిన యువకుడికి మన ఫౌండేషన్ అధినేత టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి తన ట్రస్ట్ సభ్యులు పార్టీ నాయకులతో ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక యాదవ వీధికి చెందిన భీమవరపు ఆదిత్య కు రూ.10వేల ఆర్థికసాయంను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు నాయకులు మాట్లాడుతూ బైక్ యాక్సిడెంట్‌లో గాయపడిన యువకుని కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం చేసేందుకు సమస్యను మైనార్టీ వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఆర్థిక సాయాన్ని అందజేశారన్నారు. అందుకు కుటుంబ సభ్యులు ఆయనకి అభినందనలు తెలిపారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు అనేక రకాలుగా చేపడుతూ ప్రజలను ఆదుకుంటూ ఓదారుస్తూ అండగా అనేక కుటుంబాలకు నిలుస్తున్న మన ఫౌండేషన్ అధినేత టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డికి స్థానిక యాదవపాలెం ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వరుణ్‌ను అభినందిస్తున్న దృశ్యం

జాతీయస్థాయిలో వరుణ్ ప్రతిభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ద కింగ్స్ మాస్టర్ లార్డ్ కరాటే అండ్ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆత్మకూరు ఉసురుపాటి.రాంబాబు మాస్టర్ శిక్షణలో ఎ.వరుణ్ హేమంత్ రెడ్డి నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచాడు. జాతీయస్థాయిలో పోటీలు విజయవాడలోని గుంటుపల్లిలో రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో జరిగాయి. ఇందులో పాల్గొన్న వరుణ్ హేమంత్ రెడ్డి పాల్గొని తతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అండర్-14 క్యాటగిరీలో కటా ఈవెంట్లో ప్రతిభ కనపరిచాడు. పట్టణంలోని వరుణ్ కమ్యూనికేషన్ అధినేత ఎం.సంజీవరెడ్డి కుమారుడైన వరుణ్‌హేమంత్ రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

IN THE COURT OF CIVIL JUDGE
(SENIOR DIVISION) SRIKALAHASTI
O.S.NO: 27 / 2024

Master Attirala Aditya Vardhan, S/o. Attirala Ashok Vardhan. Minor, represented by his next friend, guardian, mother Smt. Kodamala Sirisha, D/o. K. Raghuramaiah, W/o. Attirala Ashok Vardhan ...PLAINTIFF

V/s

Attirala Ashok Vardhan, S/o. Attirala Anandam, C/o. Madapati Ravindra, Advocate ...DEFENDANT

SUIT SUMMON TO THE DEFENDANT

Attirala Ashok Vardhana S/o. Attirala Anandam, Advocate. Opp. NGO Home, Kovuru. SPSR Nellore District, A.P. PIN: 524137

Where as the Plaintiff filed the above suit for partition against you, and you are hereby summoned to appear in this Court either in person or by a pleader duly instructed and able to answer all questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on **24.11.2025** at 10.30 a.m. and file the objection if any. If you fail to appear on that date, the matter will be decided exparte.

(By Order of the Hon'ble Civil Judge (Senior Division), Srikalahasthi)

T. MOHANA MURALI
B. MALLIKHARJUNA RAO
Advocates, Tirupati
Cell: 9848424089, 9440075921

IN THE COURT OF CIVIL JUDGE
(SENIOR DIVISION) SRIKALAHASTI
I.A. No.: 745 / 2024, O.S.NO: 27 / 2024

Master Attirala Aditya Vardhan, S/o. Attirala Ashok Vardhan, Minor, represented by his next friend, guardian, mother Smt. Kodamala Sirisha, D/o. K. Raghuramaiah, W/o. Attirala Ashok Vardhan ...PETITIONER/PLAINTIFF

V/s

Attirala Ashok Vardhan, S/o. Attirala Anandam, C/o. Madapati Ravindra, Advocate. ...RESPONDENT/DEFENDANT

I.A. NOTICE TO THE RESPONDENT/DEFENDANT

Attirala Ashok Vardhana, S/o. Attirala Anandam, Advocate, Opp. NGO Home, Kovuru SPSR Nellore District, A.P. PIN: 524137

Where as the Petitioner/Plaintiff filed the above petition for temporary injunction orders against you, and you are hereby summoned to appear in this Court either in person or by a pleader duly instructed and able to answer all questions relating to the petition or who shall be accompanied by some person able to answer all such questions on **24.11.2025** at 10.30 a.m. and file the objection if any. If you fail to appear on that date, the matter will be decided exparte.

(By Order of the Hon'ble Civil Judge (Senior Division), Srikalahasthi)

T. MOHANA MURALI
B. MALLIKHARJUNA RAO
Advocates, Tirupati
Cell: 9848424089, 9440075921

ప్రతిఒక్క రైతుకూ యూరియా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రతిఒక్క రైతుకు ప్రతిఒక్క పంటకు యూరియా ఇస్తామని అలాగే యూరియా కొరత ఉందనేది అసత్యమని సీరియల్ నెంబర్ ప్రకారం ప్రతిఒక్క రైతుకు యూరియా అందిస్తామని సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ పరిటాల సత్యనారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని సిండికేట్ ఫార్మర్ సొసైటీలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కేత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఏ ఒక్క రైతు యూరియా లేదని దిగులు పడవద్దని ప్రతి ఒక్కరికి యూరియా ఇస్తామని అలాగే మనకి కావాల్సినంత యూరియా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముందస్తు చర్యలతో ఆత్మకూరు నియోజవర్గం అంతా యూరియా అవసరాన్ని తగ్గట్టుగా యూరియా అందుబాటులో ఉందని అవసరమైతే ఆర్‌బికె, సచివాలయానికి యూరియా స్టాక్ అందిస్తామని తెలియజేశారు. జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య యాదవ్, ఆత్మకూరు డిస్ట్రిక్ హాస్పిటల్ డైరెక్టర్ పొన్నం శ్రీరాములు, 18వ వార్డు కౌన్సిలర్ వేణు, తెలుగు యువత అధ్యక్షులు సందీప్ పాల్గొన్నారు.

In The Court of The Principal Junior Civil Judge : Nellore
O.S.No. 603 / 2024

Bandi Yugandhar Reddy - Plaintiff
Vs
1. Kandala Kameswara Rao
2. Kandala Neelima - Defendants

Notice

To,
D1. Kandala Kameswara Rao,
S/o Late **Veeraiah,**
D2. Kandala Neelima,
D/o **Kandala Kameswara Rao,**
Both are R/o D.No. Sri Krishna Avenue, Flat No.306, 4th Floor, 5th lane, Dega Homes, Haranadhapuram, Nellore-524003. SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే.1-12-2025 ది** కి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.జ్ఞానప్రసూనాంబ, బి.ఎ.ఎల్., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The Principal Junior Civil Judge : Nellore
I.A.No. 325 / 2024
O.S.No. 603 / 2024

Bandi Yugandhar Reddy
- Petitioner / Plaintiff
Vs
1. Kandala Kameswara Rao
2. Kandala Neelima
- Respondents / Defendants

Notice

To,
R1. Kandala Kameswara Rao,
S/o Late **Veeraiah,**
R2. Kandala Neelima,
D/o **Kandala Kameswara Rao,**
Both are R/o D.No. Sri Krishna Avenue, Flat No.306, 4th Floor, 5th lane, Dega Homes, Haranadhapuram, Nellore-524003. SPSR Nellore District.

పై నెంబరు కేసులో పిటిషనరు / వాది మీమీద పై వారి కోర్టులో I.A.No. 325/2024 పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే.1-12-2025ది** కి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.జ్ఞానప్రసూనాంబ, బి.ఎ.ఎల్., బి.ఎల్.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The 1st Addl. District Judge Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 286 / 2025

Gorla Rajesh - Claimant
Vs
1. Konatam Nagarjuna
and 2 others - Respondents

Notice to 1 st Respondent

1. Konatam Nagarjuna,
S/o **Channaiah,**
Driver of the Tata Magic Van bearing Registration No.AP.26.TV.1873 and residing at Ravuruvari Kandriga, T.P. Gudur Mandalam, Sri Potti Sriramulu Nellore District.

పై నెంబరున క్లయిమెంట్ మీపై యాక్సిడెంట్ నష్టపరిహారము కోరుతూ పైన తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే28-11-2025 దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవల సినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

తాటి కళ్యాణ్ కుమార్, బి.ఎ., బి.ఎల్.,
మేకపాటి శ్రీనివాసులు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
క్లయిమెంట్స్ తరపు న్యాయవాదులు, నెల్లూరు.